ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 18-11-2025 సంపుటి : 1 సంచిక :152 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకా ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఉరిశిక్ష విధించింది.



బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకా ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఉరిశిక్ష విధించింది. ఢాకా అల్లర్ల కేసులో సుదీర్ఘ విచారణ చేసిన న్యాయస్థానం..ఇరుపక్షాల వాదనలు విన్నాక మిగతా 2లో

## పాకిస్థాన్ లో రాజ్యాంగ సవరణ చిచ్చు... భగ్గుమన్న నిరసన జ్వాలలు

పాకిస్థాన్‌లో 27వ రాజ్యాంగ సవరణపై తీవ్ర వ్యతిరేకత

సింధ్ వనరులను దోపిడీ చేసేందుకేనంటూ ఆందోళనలు

అధ్యక్షుడికి జీవితకాలం రక్షణ కల్పించడంపై విపక్షాల ఆగ్రహం



పాకిస్థాన్‌లో ఇటీవల ఆమోదం పొందిన 27వ రాజ్యాంగ సవరణ తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ సవరణకు వ్యతిరేకంగా సింధ్ ప్రావిన్స్‌లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్థాన్ అవామీ తెహ్రీక్ (పీఏటీ), దాని మహిళా విభాగం మిగతా 2లో

## రాగి గనిలో ఘోర ప్రమాదం.. 32 మంది మృతి

ఆఫ్రికాలోని కాంగోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది.

కాంగోలోని రాగి గనిలో వంతెన కూలిపోయిన ఘటనలో 32 మంది మృతి కార్మికులు మృతి చెందారు



కాంగో: ఆఫ్రికాలోని కాంగోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. కాంగోలోని రాగి గనిలో వంతెన కూలిపోయిన ఘటనలో 32 మంది మృతి కార్మికులు మృతి చెందారు. మిగతా 2లో

## బాలకృష్ణ ఏం మాట్లాడారో మరిచిపోయారా?



- టీడీపీ ఆఫీస్ దాడి కేసును రీఓపెన్ చేసి మరీ అక్రమ అరెస్టులు చేస్తున్న కూటమి ప్రభుత్వం.. వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై జరిగిన విధ్వంసం విషయంలో చూసిచూడనట్లు వ్యవహరిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.
- హిందూపురం ఘటనకు నిరసనగా.. సోమవారం గుంటూరులో అంబటి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది
- హిందూపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు.

గుంటూరు: టీడీపీ ఆఫీస్ దాడి కేసును రీఓపెన్ చేసి మరీ అక్రమ అరెస్టులు చేస్తున్న కూటమి ప్రభుత్వం.. వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై జరిగిన మిగతా 2లో

## హైదరాబాద్ సీపీ సజ్జనార్, పోలీసులకు
# పవన్‌కళ్యాణ్ అభినందనలు

బెట్టింగ్, పొంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ హైదరాబాద్ పోలీసులకు అభినందనలు తెలిపారు.

పైరసీ ముఠాను అరెస్టు చేసిన సజ్జనార్ , పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

పైరసీ ముఠాల వల్ల సినీ పరిశ్రమ తీవ్రంగా నష్టపోతుందని అన్నారు .

ఐబొమ్మ , బెప్పం వెబ్‌సైట్లు మూసివేయించడం స్వాగతించదగ్గ పరిణామని పేర్కొన్నారు.

హైదరాబద్ సైబర్‌క్రైమ్ పోలీసుల ఆపరేషన్ విజయవంతమైందని వెల్లడించారు.

సజ్జనార్‌చర్యలు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని తెలిపారు.

పైరసీ వల్ల సినిమా పరిశ్రమకు నష్టం చేస్తున్న ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనర్ సోమవారం వెల్లడించారు.

ఇమ్మడి రవి పై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు మీడియా సమావేశంలో చెప్పారు.

పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం.

ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్...

పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది

ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయి

మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు.

ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు.



అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ హైదరాబాద్ పోలీసులకు అభినందనలు

పైరసీ ద్వారా చిత్రపరిశ్రమకు కోట్ల నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేశాడని తెలిపారు. దీంతో చాలా మంది డబ్బు, ప్రాణాలు కోల్పోయారు.ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు.

తెలిపారు. పైరసీ ముఠాను అరెస్టు చేసిన సజ్జనార్ , పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. పైరసీ ముఠాల వల్ల సినీ పరిశ్రమ తీవ్రంగా నష్టపోతుందని అన్నారు . ఐబొమ్మ , బెప్పం వెబ్‌సైట్లు మూసివేయించడం స్వాగతించదగ్గ పరిణామని పేర్కొన్నారు. హైదరాబద్ సైబర్‌క్రైమ్ పోలీసుల ఆపరేషన్ విజయవంతమైందని వెల్లడించారు. మిగతా 2లో

## జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారు



- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు
- గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.
- విజయవాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ప్రజల్ని తప్పుదోవ పట్టించేటట్లుగా మాట్లాడటం తగదు

స్టీల్ ప్లాంట్‌పై అపోహలు సృష్టించే యత్నం.

సీఎం చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేటట్లుగా ప్రతిపక్షాలు మాట్లాడటం తగదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు.

స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉన్నదాన్ని కేంద్రం నుంచి రాష్ట్రం సుమారు రూ. 14 వేల కోట్లు తీసుకొచ్చిందన్నారు.



సీఎం చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేటట్లుగా ప్రతిపక్షాలు మాట్లాడటం తగదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## ఐబొమ్మతో రవి 20 కోట్లు సంపాదించాడు



సినిమా పరిశ్రమకు పైరసీ వల్ల చాలా నష్టం జరిగిందన్నారు హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్.

పైరసీ మాస్టర్ మైండ్, ఐబొమ్మ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు.

సినిమా పరిశ్రమకు పైరసీ వల్ల చాలా నష్టం జరిగిందన్నారు హైదరాబాద్ కమిష నర్ వీసీ సజ్జనార్. పైరసీ మాస్టర్ మైండ్, ఐబొమ్మ నిర్వాహకుడు మిగతా 2లో

## గత రెండేళ్లలో మూలధన వ్యయం
# వార్షిక వృద్ధి రేటు 16 శాతం తగ్గింది

సౌదీ ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

రాష్ట్రం దూసుకెళ్తున్నది అప్పుల్లోనే..

సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ధ్వజం

2025-26 తొలి ఆరు నెలల్లో రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం వృద్ధి 7.03 శాతమే

సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించారు. మిగతా 2లో

## ఆ కారణం వల్లే నేతల వారసులే మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నారు



- నిజాం కుట్రలను భగ్నం చేసి మనకు విముక్తి
- నేతల వారసులే మళ్లీ రాజకీయ ప్రతినిధులుగా
- సౌదీ బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను నెరవేర్చేందుకు నేటి యువత రాజకీయాల్లోకి రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.యువత రాజకీయాల్లోకి రాకుంటే దేశాన్ని కుటుంబ వారసత్వ రాజకీయాలు పట్టి మిగతా 2లో

## హైదరాబాద్ యాత్రికులు
# చనిపోవడం బాధాకరం

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్

సౌదీ అరేబియాలోని బదర్ - మదీనా మధ్య ముఫరహత్ ప్రాంతంలో.. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలో యాత్రికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది.

ప్రమాద సమయంలో బస్సులో 46 మంది ప్రయాణికులుండగా.. ఒకే ఒక వ్యక్తిప్రాణాలతో బయటపడ్డారు.

మిగతా 45 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. వీరంతా హైదరాబాద్ వాసులేనని తెలుస్తోంది.

ఈ దుర్ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన అనేక మంది యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు.

వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.


మృతుల కుటుంబాలకు కేటీఆర్ ప్రగాఢ సంతాపం ప్రకటన

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కేంద్ర విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచన

సౌదీ అరేబియాలోని బదర్ - మదీనా మధ్య ముఫరహత్ ప్రాంతంలో.. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలో యాత్రికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది.ప్రమాద సమయంలో మిగతా 2లో

మృతుల్లో ఎక్కువమంది హైదరాబాదీలో ఉన్నారని సమాచారం అందుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విదేశీ మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఊహించని రీతిలో ప్రమాదంలో మరణించినవారి వివరాలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా నిలవాలన్నారు.




## మరో 15 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం



- రాబోయే ఐదేళ్లు మాత్రమే కాకుండా మరో పదిహేనేళ్లు తామే అధికారంలో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.
- నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రూ.74 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

రాబోయే ఐదేళ్లు మాత్రమే కాకుండా మరో పదిహేనేళ్లు తామే అధికారంలో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రూ.74 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

ఆమెను దోషిగా తేల్చింది. నేర నిర్ధారణ కావడంతో 458 పేజీల తీర్పును వెలువరించింది. గతేడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లలో అనేక మంది ప్రాణాలు కోల్పోగా.. షేక్ హసీనా ప్రజలపై కాల్పులకు ఆదేశించడంతోనే ఈ దారుణం జరిగిందని పిటిషనర్ న్యాయస్థానానికి తెలిపారు.గతేడాది జులై, ఆగస్టు నెలల్లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఆందోళనల్లో 1400 మంది మరణించినట్లు ఐసీటీ న్యాయమూర్తి వెల్లడించారు. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని చంపేయాలని ఆదేశించడం దారుణమన్నారు. షేక్ హసీనా తీరు మానవత్వానికే మాయని మచ్చ అని, అమాయకుల్ని కాల్చి చంపాలని ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. ఆగస్టు 5వ తేదీన ఢాకాలో నిరసనకారులపై ఆర్మీ కాల్పులు జరిపిందని మరో న్యాయమూర్తి తీర్పులో ప్రస్తావించారు. గాయపడినవారికివైద్యం అందించేందుకు కూడా నిరాకరించడం హేయమన్నారు. ఈ కేసులో తీర్పు ఇవ్వడంలో ఏదైనా ఆలస్యం జరిగితే క్షమించాలని న్యాయమూర్తులు కోరారు.ఢాకా అల్లర్ల కేసులో నేడు తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్ లో, ముఖ్యంగా ఢాకాలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. వాహనాలు తగలబెట్టేందుకు, బాంబులు విసిరేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై వెంటనే కాల్పులు జరపాలని ఢాకా పోలీస్ చీఫ్ షేక్ మహమ్మద్ సజ్జత్ అలీ ఆదేశాలు ఇచ్చారు.

### పాకిస్థాన్ లో రాజ్యాంగ సవరణ చిచ్చు... భగ్గుమన్న నిరసన జ్వాలలు

సింధియానీ తెహ్రీక్ (ఎస్టీ) ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. కార్పొరేట్ ఫార్మింగ్, సింధు నదిపై కొత్త కాలువలు, సింధ్ వనరుల దోపిడీని నిరసిస్తూ కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి తమ గళం వినిపిస్తున్నారు.జైల్ రోడ్ నుంచి స్థానిక ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీపీటీ అధ్యక్షుడు వసంద్ థారీ మాట్లాడుతూ, 27వ సవరణ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అభివర్ణించారు. ఈ సవరణ ద్వారా పాలకులు రాజ్యాంగాన్ని వక్రీకరించి, ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. సింధ్ ఖనిజ, ఇతర వనరులను అడ్డూ అదుపూ లేకుండా దోచుకోవడానికే ఈ సవరణను తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. కార్పొరేట్ ఫార్మింగ్ పేరుతో లక్షలాది ఎకరాల భూములను బడా సంస్థలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని విమర్శించారు.ర్యాలీ ముగింపులో పలు తీర్మానాలను ఆమోదించారు. 27వ సవరణ కింద అధ్యక్షుడికి, ఫీల్డ్ మార్షల్‌కు జీవితకాలం రక్షణ కల్పించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది వారిని చట్టానికి, దేశంలోని 25 కోట్ల మంది పౌరులకు అతీతులుగా మారుస్తుందని, ఇది రాచరిక పాలనను అమలు చేయడమేనని తీర్మానంలో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, నవంబర్ 13న అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఈ వివాదాస్పద బిల్లుపై సంతకం చేయడంతో అది చట్టంగా మారింది. అంతకుముందు పార్లమెంట్‌లోని ఉభయ సభలు దీనికి ఆమోదం తెలిపాయి. మరోవైపు, ప్రధాన విపక్ష కూటమి 'తహ్రీక్-ఇ-తహఫుజ్ అయీన్-ఇ-పాకిస్థాన్' (టీటీఏపీ) కూడా ఈ సవరణపై పోరాటానికి సిద్ధమైంది. వచ్చే శుక్రవారాన్ని 'బ్లాక్ డే'గా పాటించాలని పిలుపునిచ్చింది.

## రాగి గనిలో ఘోర ప్రమాదం.. 32 మంది మృతి

దీనికి సంబంధించిన షాకింగ్ వీడియోల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల ప్రకారం.. కాంగోలో లువాలాబా ప్రావిన్స్‌లోని కలాండో సైట్‌లో రాగి గని ఉంది. ఈ మైనింగ్‌లో వందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే, ఇందులో కాల్పుల శబ్దం వినిపించడంతో ఇరుకైన వంతెనపై ఒక్కసారిగా కార్మికులు పరుగులు తీశారు. దీంతో వంతెన కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం కారణంగా దాదాపు 32 మంది చనిపోయినట్టు మైనింగ్ ఏజెన్సీ తెలిపింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.ఇక, కాంగోలో మైనింగ్ గని ముఖ్యమైన జీవనాధారం. దాదాపుగా 20 లక్షల మంది ఈ గని ద్వారా ఉపాధి పొందుతున్నారు. పరోక్షంగా లక్షలాది దీని మీద ఆధారపడి బతుకుతున్నారు. అయితే ఇంత మంది ఉపాధి పొందుతున్న ఈ గనిలో భద్రతా చర్యలు సరిగ్గా లేవు. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

## బాలకృష్ణ ఏం మాట్లాడారో మరిచిపోయారా?

విధ్వంసం విషయంలో చూసిచూడనట్లు వ్యవహరిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. హిందూపురం ఘటనకు నిరసనగా.. సోమవారం గుంటూరులో అంబటి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపైనా దాడి చేశారు. గతంలో టీడీపీ కార్యాలయంపై దాడి జరిగితే.. ఆ కేసును రీ ఓపెన్ చేసి మరీ అమాయకులను జైలుకు పంపించారు. కేవలం మీ ఆఫీసుపై దాడి జరిగిందని వేధింపులకు దిగారు. మరి ఇప్పుడు చేస్తోంది ఏంటి?.దాడికి నిరసనగా ఆందోళన చేసేందుకు ప్రయత్నిస్తే వైఎస్సార్‌సీపీ నేతలను పోలీసులతో అరెస్ట్ చేయిస్తారా?.. పోలీసులు మరీ టీడీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. డీజీపీ కూడా మేం ఫోన్లు చేస్తే స్పందించరు.. ఎమ్మెల్యే బాలకృష్ణ మీద చేసింది రాజకీయ విమర్శలు. అంత మాత్రానికి దాడుల సంప్రదాయం సరికాదు. మరి గతంలో బాలకృష్ణ చేసింది ఏంటి?.. అసెంబ్లీలోనే మాజీ సీఎం జగన్‌ను ఆయన సైకో అనలేదా?.. నటుడు, కేంద్ర మాజీ మంత్రి చిరంజీవిని అవమానిస్తూ మాట్లాడలేదా?. అసెంబ్లీకి తప్పతాగొచ్చి బాలకృష్ణ మాట్లాడారు. కానీ, ఆ టైంలో ఆయన చేసింది తప్పని ఎవరూ చెప్పలేదు. ఇది న్యాయమా?.. ధర్మమా?.. బాలకృష్ణ ఎవరైనా సరే తాను చేసిన పనులకు క్షమాపణలు చెప్పాలి. అప్పటిదాకా వైఎస్సార్‌సీపీ ఆందోళన కొనసాగిస్తుంది.

### చంద్రబాబుదంతా డ్రామానే

చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కరించలేక కార్మికులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా చంద్రబాబు విశాఖలో ఇదే తరహాలో సమ్మిట్ పెట్టారు. చంద్రబాబు చేసేదంతా నాటకం.. బూటకం అని అన్నారు. గుంటూరు లాడ్జ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, నియోజకవర్గ సమన్వయకర్తలు నూరి ఫాతిమా, దొంతి రెడ్డి వేమారెడ్డి ,అంబటి మురళి, వనమా బాల వజ్రపు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. విజయవాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో స్వర్ణాంధ్రప్రదేశ్‌ని వికసిత్ భారత్‌గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈనేపథ్యంలోనే రూ.87 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. 740 ఏకలవ్య మోడల్ స్కూల్స్ తీసుకువచ్చి గిరిజన విద్యార్థుల విద్యని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సోళ్ల బుజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పదవీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

### ఆ కారణం వల్లే నేతల వారసులే మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నారు

పీడించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికి ఏ మాత్రం మంచి పరిణామం కాదన్నారు. వారసత్వ రాజకీయాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర వ్యతిరేకమన్నారు. ప్రపంచంలో నెలకొన్న పోటీ, ఎదురవుతున్న సవాళ్లను భారత్ అధిగమించాలంటే తప్పనిసరిగా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కాలేజీ నుండి నిర్వహించిన పాదయాత్రలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు, యువత హాజరై సంజయ్ తోపాటు నడిచారు. అంతకుముందు పాదయాత్ర ఆరంభంలోబండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.సర్దార్ వల్లభాయ్?పటేల్ దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేశారని పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదన్నారు. తెలంగాణను పాకిస్తాన్?లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేశారని చెప్పారు. 'ఆపరేషన్ పోలో' పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడని అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు.

## మరో 15 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం

ఈ కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలతో రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీదే అధికారం అని ప్రజలకు కూడా అర్థం అయ్యిందన్నారు. రాజకీయ విమర్శలు చేయడానికి మీటింగ్ పెట్టుకోలేదని తిట్టాలి అన్నా ఓ పార్టీ డిపాజిట్లు కోల్పోయిందన్నారు.ఇంకో పార్టీ మూడు ముక్కలైందని అన్నారు. అక్కా చెల్లెళ్లు, బావా బామ్మర్దులు కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క సర్పంచ్ కూడా పోదని మాట ఇవ్వాలన్నారు.

### అనుమతులొచ్చాక ధర్నాలు ఎందుకు : మంత్రి నారాయణ

నెల్లూరులోని చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపిన విషయం విదితమే.అయితే దీనిపై పలువురు ధర్నాలు చేయడాన్ని రాష్ట్ర మంత్రి నారాయణ తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం చింతారెడ్డి పాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ ను సాంక్షన్ చేసిందన్నారు. అనుమతులు వచ్చాక దాన్ని రాజకీయం చేయటం సిగ్గుచేటని అన్నారు. ఒక పథకం మంజూరు అయిన తరువాత టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడానికి కొంత సమయం పడుతుందన్నారు.పనులు మొదలయ్యే దశలో ఆ పథకం కావాలంటూ కొందరు ధర్నాలు చేయడం ఏమిటని నిలదీశారు. ఈ బ్రిడ్జి విషయంలో నెల్లూరువాసులెవరూ ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ అనుమతుల మంజూరు, పనులు చేసే విధానం వేరే ఉంటుందన్నారు. మూడు నెలల్లో టెండర్లు పిలుస్తారని ప్రకటించారు. పని ప్రారంభించిన తర్వాత ఏడాదిలో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం సిటీ పరిధిలో వివిధ పాఠశాలల్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించారు.

## హైదరాబాద్ సీపీ సజ్జనార్, పోలీసులకు పవన్‌కల్యాణ్ అభినందనలు

సజ్జనార్‌చర్యలు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని తెలిపారు.పైరసీ వల్ల సినిమా పరిశ్రమకు నష్టం చేస్తున్న ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనర్ సోమవారం వెల్లడించారు. ఇమ్మడి రవి పై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు మీడియా సమావేశంలో చెప్పారు. పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో సినీపెద్దలు చిరంజీవి, నాగార్జున, దిల్‌రాజు, సురేశ్ బాబుతో పాటు దర్శకుడు రాజమౌళి సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. 'పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి రెండు రకాలుగా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా చిత్రపరిశ్రమకు కోట్ల నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేశాడని తెలిపారు. దీంతో చాలా మంది డబ్బు, ప్రాణాలు కోల్పోయారు.ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. పైరసీ ద్వారా రూ.20 కోట్లు సంపాదించాడని తెలిపారు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. సైట్‌ను సందర్శించిన వారి డేటా మొత్తం రవి వద్ద ఉంది. ప్రజల డాటాను సైబర్ నేరాల ముఠాలకు అమ్ముకున్నారు. డేటా చోరీ జరగడం వల్ల ప్రజలకు కూడా వేల కోట్ల నష్టం జరిగింది. రవి వద్ద 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని తెలిపారు.

### ఇమ్మడి రవి స్వస్థలం విశాఖపట్నం..

ఇమ్మడి రవి స్వస్థలం విశాఖపట్నం. బీఎస్సీ కంప్యూటర్స్ చదివిన అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారని వివరించారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ నేవీ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019 నుంచి ఐబొమ్మ వెబ్‌సైట్‌ను నడుపుతున్నాడు. 21 వేల సినిమాలు పైరసీ చేశాడని వెల్లడించారు.అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్ నుంచి సర్వర్లు నడుపుతున్నాడు. 110 డొమైన్లను రవి ముఠా కొనుగోలు చేసింది. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. సీక్రెట్ కెమెరాలు, టెక్నాలజీ వాడుతూ సినిమాలు పైరసీ చేశాడు. టెలిగ్రామ్ చానళ్ల ద్వారా సినిమాల డేటా ట్రాన్స్‌ఫర్ జరిగిందని పేర్కొన్నారు.ప్రజలు కూడా ఇలాంటి పైరసీ వెబ్‌సైట్లను ప్రోత్సహించకూడదు. ఏపీకే ఫైల్స్ క్రియేట్ చేసి ప్రజలడేటా చోరీ చేశారు. ఇమ్మడి రవిని పోలీసులే స్వతహాగా పట్టుకున్నారు. ఎవరో ఇచ్చిన సమాచారంతో పట్టుకున్నామనేది అబద్ధం. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం' అని సజ్జనార్ చెప్పారు.ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం టీవీ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. 'సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను. బెట్టింగ్ మాఫియా, పాంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటి వల్ల ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో సజ్జనార్ చైతన్యపరుస్తున్నారు. ఆయనతో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పాంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్ ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి" అని పవన్ కల్యాణ్ వివరించారు. సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ సిటీ పోలీసులను, సీపీ సజ్జనార్ ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు.సినిమా విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందన్నారు. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శక నిర్మాతలకు సాధ్యం కావడం లేదన్నారు.పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ , బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం అన్నారు. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. సీపీ సజ్జనార్ తో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పాంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారని గుర్తు చేసుకున్నారు. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని అన్నారు.వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాలతో సీఎస్ రామకృష్ణ ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్, విదేశాంగశాఖ అధికారులతో మాట్లాడారు.సౌదీ బస్సు ప్రమాదంలో మరణించినవారి కుటుంబాల కోసం సచివాలయంలో స్పెషల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మక్కాకు వెళ్లినవారి కుటుంబ సభ్యులు వివరాల కోసం79979 59754, 99129 19545 నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 42 మంది భారత యాత్రికులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఉమ్రా యాత్ర ముగించుకుని మక్కా నుంచి మదీనాకు వెళుతున్న బస్సు, బదర్-మదీనా మధ్యలోని ముఫరహాత్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున 1:30 గంటలకు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సుకు మంటలు అంటుకోవడంతో అందులో ఉన్న యాత్రికులు సజీవ దహనమయ్యారని ఇంగ్లిష్ మీడియా కథనాలు వెల్లడించాయి.

## హైదరాబాద్ యాత్రికులు చనిపోవడం బాధాకరం

బస్సులో 46 మంది ప్రయాణికులుండగా.. ఒకే ఒక వ్యక్తిప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 45 మంది మరణించినట్లు అధికారులు ప్రకటించారు. వీరంతా హైదరాబాద్ వాసులేనని తెలుస్తోంది. ఈ దుర్ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన అనేక మంది యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.మృతుల్లో ఎక్కువమంది హైదరాబాదీలో ఉన్నారని సమాచారం అందుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విదేశీ మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఊహించని రీతిలో ప్రమాదంలో మరణించినవారి వివరాలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్నిరకాలుగా అండగా నిలవాలన్నారు.సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన యాత్రికులు మరణించడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ దురదృష్టకర ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.మక్కా నుంచి మదీనా వెళుతుండగా యాత్రికుల బస్సు ఒక డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులు ఉన్నారన్న సమాచారం ఆందోళన కలిగిస్తోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ ఊహించని ప్రమాదంలో మరణించిన వారి వివరాలను వీలైనంత త్వరగా గుర్తించాలని, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అనేక మంది యాత్రికులు మరణించడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మక్కా నుంచి మదీనాకు వెళ్తున్న సమయంలో డీజిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొన్న ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.మృతుల్లో ఎక్కువమంది హైదరాబాదీలే ఉన్నారనే సమాచారం అందుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విదేశీ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను ముమ్మరం చేయాలన్నారు. అలాగే ఊహించని విధంగా జరిగిన ప్రమాదంలో మరణించిన వారి వివరాలను గుర్తించి వారి కుటుంబాలకు అన్నిరకాలుగా సర్కారు అండగా నిలవాలన్నారు.

## గత రెండేళ్లలో మూలధన వ్యయం వార్షిక వృద్ధి రేటు 16 శాతం తగ్గింది

ఈ క్లిష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాలని జగన్ పిలుపునిచ్చారు. ఇక, సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదంలో 42 మంది ఉమ్రా యాత్రికులు దుర్మరణం పాలయ్యారు. బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టి మంటలు చెలరేగడం.. అంతా గాఢ నిద్రలో ఉండడంతో సజీవ దహనం అయ్యారు. వీళ్లంతా భారత్ నుంచే అక్కడికి వెళ్లినట్లు సమాచారం. అయితే మృతుల్లో హైదరాబాద్‌కు చెందిన యాత్రికులే అధికంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్ధంగా రాష్ట్ర ఆర్థి క పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికల్లోని గణాంకాలను ఉటంకిస్తూ, ఆర్థి క నిర్వహణలో చంద్రబాబు సర్కార్ ఘోరంగా విఫలమైందంటూ కడిగిపారేశారు. రాష్ట్రం దూసుకుపోతున్నది కేవలం అప్పులు చేయడంలోనేనని పేర్కొన్నారు. కొసరంత ఆదాయం.. ఇసుమంత మూలధన వ్యయం.. కొండలా పెరిగిపోతున్న రుణభారం..! ఇదీ చంద్రబాబు విజన్..! అంటూ తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ ఆదివారం పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే...2025-26 ఆర్థి క సంవత్సరం మొదటి ఆరు నెలలకు సంబంధించి కాగ్ విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి అత్యంత నిరాశజనకంగా ఉందన్నది స్పష్టమవుతోంది. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పినదానికి విరుద్ధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఉంది. ఆర్థిక రంగంలో టీడీపీ కూటమి ప్రభుత్వ పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే.. వారి ఘోర వైఫల్యాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. 2025%-%26 ఆర్థి క సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్ను ఆదాయాల వృద్ధి కేవలం 7.03 శాతం మాత్రమే. 2025%-%26లోనైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కోలుకుంటుందని చాలా మంది ఆశించారు. కానీ.. కాగ్ విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నది స్పష్టం అవుతోంది. గత ఆర్థి క సంవత్సరం మొదటి ఆరు నెలలతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో వస్తు, సేవల పన్ను(జీఎస్టీ), అమ్మకపు పన్ను (సేల్స్ ట్యాక్స్) ఆదాయాల వృద్ధి కేవలం 2.85 శాతం మాత్రమే. 2023-24 నుంచి 2025-26 వరకూ రెండు ఆర్థి క సంవత్సరాల్లో మొదటి ఆరు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్ను ఆదాయాల వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్)తో పోల్చితే... ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్నుల ఆదాయాల వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే ఉన్నప్పటికీ రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధి సాధిస్తోందంటూ ప్రజలను నమ్మించడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం 2024-25లో జీఎస్‌డీపీ (రాష్ట్ర స్థూల ఉత్పత్తి) వృద్ధి 12.02 శాతం సాధించామని.. 2025-26లో 17.1 శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించింది.కానీ.. ఫలితాలు అత్యంత దారుణంగా ఉన్నాయన్నది కాగ్ విడుదల చేసిన గణాంకాలే తేల్చి చెబుతున్నాయి. ఈ స్థాయిలో జీఎస్‌డీపీ వృద్ధి సాధించాలంటే రెండేళ్ల కాలంలో భారీ ఎత్తున పెట్టుబడులు, నిధులు వ్యయం చేయాలి. అప్పుడు జీఎస్‌డీపీలో సీఏజీఆర్ 14.53 శాతం అవుతుంది. దీని ఫలితంగా రెండేళ్లలో సంబంధిత పన్ను ఆదాయాల వార్షిక వృద్ధి 12-15 శాతంగా ఉంటుంది. కానీ, వాస్తవం ఏమిటంటే.. రెండేళ్లలో పన్ను ఆదాయాల వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) కేవలం 2.75 శాతం మాత్రమే. అంచనాలు ఆ స్థాయిలో ఉంటే.. వాస్తవ పరిస్థితి మాత్రం దారుణంగా ఉంది. గత రెండేళ్లలో మూలధన వ్యయం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) 16 శాతం తగ్గడం అత్యంత ఆందోళనకరం. 2025-26 తొలి త్రైమాసికంలో రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం వృద్ధి కేవలం 3.47 శాతం మాత్రమే. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్టీ, అమ్మకపు పన్ను ఆదాయాలు బాగా తగ్గాయి. కానీ.. చంద్రబాబునాయుడు మాత్రం గతేడాది పోల్చితే.. 2025-26 తొలి త్రైమాసికంలో జీఎస్‌డీపీ వృద్ధి 10.50 శాతం అధికంగా ఉందని ప్రకటించారు. ఇది పూర్తిగా అవాస్తవం.గత ఐదేళ్లలో 2019-24 మధ్య ఆంధ్రప్రదేశ్ సొంత పన్నుల ఆదాయం వార్షిక వృద్ధి రేటు 9.87 శాతం. రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్నుల ఆదాయం రూ.58,031 కోట్ల నుంచి రూ.92,922 కోట్లకు పెరిగింది. ఆ ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ వార్షిక వృద్ధి రేటు 10.23 శాతంగా ఉంది. గత ఐదేళ్లలో జీఎస్‌డీపీ వృద్ధి, పన్ను ఆదాయాల వృద్ధితో పోల్చితే టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో జీఎస్‌డీపీ, పన్ను ఆదాయాల వృద్ధి తక్కువగా ఉందన్నది స్పష్టమవుతోంది. అయినప్పటికీ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు?విఘాతం కలిగినప్పుడు కోర్టులను ఆశ్రయించే అవకాశం ఇచ్చింది మన రాజ్యాంగమే.

## ప్రజల్ని తప్పుదోవ పట్టించేటట్లుగా మాట్లాడటం తగదు

స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉన్నదాన్ని కేంద్రం నుంచి రాష్ట్రం సుమారు రూ. 14 వేల కోట్లు తీసుకొచ్చిందన్నారు. వారికి ఆర్థిక సాయం అందించి ఆదుకుందన్నారు. దాని పట్ల బాధ్యతగా ఉండాల్సింది మాని లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. బాధ్యతగా తీసుకొచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్న విషయాన్ని పక్కన పెట్టి కార్మికులు ప్లాంట్‌ను ఏదో అన్నారని మాట్లాడడం మంచిది కాదన్నారు.కష్టపడి కేంద్రాన్ని ఒప్పించి రూ.14 వేల కోట్లల్లో రూ.11 వేల కోట్లు తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం నుంచి కూడా సుమారు రూ.2,600 కోట్లు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. 30 శాతం పనులు జరుగుతున్న ప్లాంట్‌ను 80 శాతం పనులు జరిగేలా చేశామని చెప్పుకొచ్చారు. పబ్లిక్ సెక్టార్‌లో ఉన్న ఏ ప్లాంట్ అయినా లాభాల్లో నడవాలంటే మేనేజ్‌మెంట్, కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వైసీపీ నాయకులతో కలిసి కొందరు వ్యాఖ్యల్ని వక్రీకరించి మాట్లాడారని మండిపడ్డారు. లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు కృషితోనే ఈ ప్లాంట్ లాభాలబాటలో నడుస్తోందన్నారు. కార్మికులు, ప్రజానీకం, స్టీల్ ప్లాంట్‌లోని వారందరూ గ్రహించాలని అన్నారు. 2000వ సంవత్సరంలో కూడా వాజ్‌పేయి రూ. 1350 కోట్లు తీసుకొచ్చి ప్లాంట్‌ను నిలబెట్టారని గుర్తుచేశారు. రెండోసారి రూ. 1440 కోట్లు తెచ్చి స్టీల్ ప్లాంట్‌ను నడపడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు గురించి చెడుగా మాట్లాడడం మంచిదికాదని అన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ నడుస్తోందంటే ఎన్డీయే కూటమి వలననే అన్న విషయం అందరూ గమనించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.అధికారులపై బురద జల్లడం మంచిపద్ధతి కాదన్నారు. కార్మికులు, యాజమాన్యం, ప్రభుత్వం ఎంత బాధ్యతగా ఉందో ప్రతిపక్షానికి కూడా ఆ బాధ్యత ఉండాలని హితవుపలికారు. లేనిపోని అపోహలు సృష్టించడం మంచిదికాదన్నారు. స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉందని.. అందులో భాగంగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 11,400 కోట్లు తీసుకుచ్చామని చెప్పారు. దేశంలో ఏ పబ్లిక్ సెక్టార్‌కు కూడా రాష్ట్రం పెట్టిన దాఖలాలు లేవని అన్నారు.ఏపీలో కార్మికులను, నిర్వాసితులను దృష్టిలో పెట్టుకొని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని దృష్టిలో పెట్టుకొని నేడు ఆ ప్లాంట్ కోసం అహర్నిశలు కష్టపడి కేంద్రం నుంచి నిధులు తేవడం జరిగిందని తెలిపారు. కార్మికులను భయాందోళనకు గురిచేయొద్దని అన్నారు.

## ఐబొమ్మతో రవి 20 కోట్లు సంపాదించాడు

రవిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. కొత్త టెక్నాలజీ ఉపయోగించి రవి సినిమాలు అప్‌లోడ్ చేసేవాడు. పైరసీలో సినిమాలు చూసే వాళ్లపై నిఘా పెట్టినట్టు సజ్జనార్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రవి రూ.20 కోట్లు సంపాదించాడని సజ్జనార్ వెల్లడించారు.హైదరాబాద్ సీపీ సజ్జనార్ తాజాగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఐబొమ్మపై చాలా రోజులుగా దర్యాప్తు చేస్తున్నాం. పైరసీని అరికట్టడానికి ఎంతో శ్రమించాం. ఇప్పటికే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశాం. దేశవ్యాప్తంగా పైరసీ సమస్య ఉంది. నిందితుడు రవి.. కొత్త టెక్నాలజీ ఉపయోగించి సినిమాలు అప్‌లోడ్ చేసేవాడు. రవిని విచారిస్తున్నాం?. నిందితుడికి అంతర్జాతీయ లింకులు ఉన్నాయి. ఐబొమ్మ రాకెట్ ఛేదించేందుకు జాతీయ సంస్థల సపోర్టు తీసుకుంటాం?. ఉదయం విడుదలైన సినిమా.. సాయంత్రానికి ఐబొమ్మ రవి వద్ద ఉండేది. ఐబొమ్మ రవిపై మూడు పైరసీ కేసులు ఉన్నాయి. రవి వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. రవి ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ వల్ల అనేక మంది ఆత్మహత్య చేసుకున్నారు. చాలా మంది డిజిటల్ అరెస్ట్ అయ్యారు. ఐబొమ్మ రవి వెనుక డార్క్ వెబ్‌సైట్లు ఉన్నాయి. రవి స్వస్థలం విశాఖపట్నం. మహారాష్ట్రలో ప్రహ్లాద్ పేరుతో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. రవి.. పోలీసులకే సవాల్ విసిరాడు. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఇమంది రవి దగ్గర ఉంది. ఈ డేటాను దుర్వినియోగం చేసే అవకాశం? ఉంది. అమెరికా, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. రవి హార్డ్ డిస్క్‌లో అన్ని సినిమాలు ఉన్నాయి. టెలిగ్రామ్ యాప్‌లో కూడా పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేశాడు. నిందితులు ఎక్కడ ఉన్నా పోలీసులు పట్టుకుంటారు. పైరసీలో సినిమాలు చూసే వాళ్లపై నిఘా పెట్టామన్నారు. రవి చేసిన బెట్టింగ్ యాప్ ప్రమోషన్లతో చాలా మంది నష్టపోయారు. రవిపై ఐదు కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు రవి రూ.20 కోట్లు సంపాదించాడు. రవి నుంచి రూ.3 ?స్వాధీనం చేసుకున్నారు. సినిమా పరిశ్రమకు పైరసీ వల్ల చాలా నష్టం జరిగింది. పైరసీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తోందన్నారు.21వేల సినిమాలు హార్ట్ డిస్క్‌లో ఉన్నాయి. రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం జరిగింది. నిందితుడిపై ఐటీ సెక్షన్ల కింది కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశాం. 1970 మూవీస్ దగ్గర నుంచి ఇప్పటి వరకు వచ్చిన అన్ని సినిమాలు రవి వద్ద ఉన్నాయి. హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ ఇంకా చాలా సినిమాలు ఉన్నాయి. ఐబొమ్మ రవిని పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా కృషి చేశారు. ఐబొమ్మ వెనుక పెద్ద రాకెట్ ఉంది.

# శ్రీకాళహస్తిలో ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకృష్ణకు వేదపండితుల ఆశీర్వచనం



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**
ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవభక్తుని శివకృష్ణ జన్మదినం సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయడంతో పాటు ఆలయ అధికారులు, నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్శన సందర్భంగా శివకృష్ణ ని కలిసిన తిరుపతి పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు యాచేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు ఖాదర్, పవన్ తదితరులు దర్శన ఏర్పాట్లు సమకూర్చారు. వేదికపై వేదపండితులు శివకృష్ణ కి వేదాశీర్వచనం అందించి, ఆలయ అధికారులు శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శివకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# కళత్తూరు దళితవాడలో సహాయ కార్యక్రమం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : రంజిత్**
పెద్దరాయల చెరువు కాలువ నీటి ప్రవాహం కారణంగా తీవ్ర నష్టం సంభవించిన కళత్తూరు దళితవాడ పరిస్థితిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సోమవారం పరిశీలించారు. అనంతరం కాట్రపల్లి గ్రామస్తులతో కలిసి బాధిత కుటుంబాలకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు వంటి గృహోపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన కోలా ఆనంద్, "ప్రభుత్వపరంగా బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం" అని తెలిపారు. సహాయ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాను వంగవీటి మోహనరంగా జిల్లాగా మార్చాలి

**– రాధా రంగా మిత్రమండలి వినతి**



**మచిలీపట్నం, గాయత్రి వార్తలు**
కృష్ణా జిల్లా పేరును వంగవీటి మోహనరంగా గారి పేరుతో మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ రాధా రంగా మిత్రమండలి ప్రతినిధులు ఈ రోజు మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. రాధా రంగా మిత్రమండలి రెండు రాష్ట్రాల అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు ఆహ్వానం మేరకు రాయలసీమ ఆరు జిల్లాల కన్వీనర్ కలపాటి మోహనరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బొక్కిసం మునిసుబ్బయ్య, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పగడాల ప్రతాప్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణా జిల్లా పేరును వంగవీటి మోహనరంగా పేరుతో మార్చాలని కోరుతూ వారు కలెక్టర్ గారికి మెమోరాండం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, మిత్రమండలి సమర్పించిన వినతిని తగిన విధంగా పరిశీలించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లేందుకు తాను సానుకూలంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కలెక్టర్ గారి స్పందన పట్ల రాధా రంగా మిత్రమండలి నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ, వారి తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# గ్రంథాలయం లో అలరించిన కవి సమ్మేళనం





**కనిగిరి గాయత్రి వార్తలు :**
కనిగిరి శాఖా గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నాలుగోవ రోజు కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకుడు షేక్ అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి విశ్లేషకులు రిటైర్డ్ ఎంఈఓ కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాషను సంస్కృతిని సాంప్రదాయాలను వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయ ఆవశ్యకత ఎంతైనా ఉందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని విద్యార్థిని విద్యార్థులు యువతి యువకులు వారి మనోభావాలను కవితల రూపంలో తెలియచేయాలని వారిని ప్రోత్సహిస్తామని తెలియజేశారు జెవివి గయాజ్ మాట్లాడుతూ తెలుగు ప్రాంత కవులు మంచి సేవలను అందిస్తున్నారని యువ కవులను ప్రోత్సహించాల్సిన నైతిక బాధ్యత వీరిపైన ఉందని అన్నారు. అనంతరం కవి సమ్మేళనం ఎంతో ఘనంగా జరిగింది అనంతరం కవులు కొండ్రెడ్డి నాగిరెడ్డి రవి కుమార్ పాలూరి శివప్రసాద్ రవణయ్య తన కవితలతో అందరిని ఆలోచింపచేశారు గ్రంథపాలకుడు కవులను ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బడే భాయ్ గ్రంధాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన






**పొన్నలూరు : గాయత్రి వార్తలు :**
జాతీయ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రం అధికారి డాక్టర్ ఏ. రవి కిరణ్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సచివాలయం వద్ద మానవహారం నిర్వహించి, ప్రజలకు ఎల్సిడిసి లెప్రసి కేస్ లు సర్వే పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా సృజన , ఎంపీడీవో. డాక్టర్ సుజాత , వైద్యాధికారి



డాక్టర్ఏ. రవికిరణ్ ప్రజలకు అవగాహన కల్పించారు. మండలం లో నేటి నుండి 30 వరకు మండలం లోని అన్ని గ్రామంలలో ప్రతీ ఇంటిని సందర్శించి ఆశా కార్యకర్తలు, మగ వాలంటీర్ లు శరీరం మీద రాగి రంగు మచ్చలు, స్పర్శ లేని మచ్చలు , వాటిమీద సర్వే నిర్వహిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్. కృష్ణ చైతన్య , డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మల్లికార్జున్ ఈ కార్యక్రమం పై ప్రజలతో మాట్లాడుతూ సర్వే జరుగుచున్న రోజుల్లో సిబ్బందికి సహకరించి లెప్పర్సీ వ్యాధి నివారణ కు ప్రభుత్వం నకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్ రావు, హెచ్ ఈ ఓ సురేష్ , పి హెచ్ ఎన్ గిరిజ, సూపర్వైజర్ శ్రీనివాసరావు, సుజాత, ఎమ్మెల్ హెచ్పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక మాసం చివరి రోజు సోమేశ్వరునికి భస్మాభిషేకం

**గాయత్రి వార్తలు :**
శ్రీ గంగా సమేత స్కంద పురి సోమేశ్వర సోమేశ్వరాలయంలో కార్తీకమాసం ప్రారంభం నుండి సోమేశ్వర స్వామికి ఆలయ అర్చకులు విశిష్ట పూజలు అభిషేకాలు నిర్వహించారు. సోమవారం కార్తీక మాసంలో చివరి రోజు కావడంతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజావన స్వామివారికి పంచామృతాభిషేకం



నిర్వహించారు. ఉదయం 10 గంటలకు భస్మాభిషేకం, కుంభం, సాయంత్రం నందీశ్వరునికి అభిషేకం, ప్రదోషకాల పూజలు ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. భక్తులు వేకువ జాము నుంచి కార్తీకదీపం వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్తీక మాసంలో ఆఖరి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. కందుకూరు నగర ఆర్యవైశ్యులు ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

# రామతీర్థం జలాశయం కనిగిరికి రావడానికి ప్రత్యేక శ్రద్ధ. శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర

**గాయత్రి వార్తలు :**
రామతీర్థం జలాశయం ను కనిగిరి పట్టణానికి తెప్పించే విషయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ రాజబాబుతో డాక్టర్ ఉగ్ర ఈ పాటికే చర్చించ్చినట్లు కనిగిరి ప్రజల్లో విభిన్న వర్గాల ద్వారా చర్చలు జరిగినట్లు ప్రాథమిక సమాచారం. డిసెంబర్ 1కి ఈ ప్రక్రియ పూర్తి కావచ్చు నన్న ప్రజల



ఇ నికిడి. కనిగిరి ప్రజలు నీటి కష్టాలు గుర్తించిన శాసనసభ్యులు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఈ జలాశయం ప్రారంభోత్య వానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రావడం అనేది పట్టణ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

# అంగన్వాడి భవనాన్ని స్వాధీన పరచుకున్న అధికారులు

**– ప్రజలకు చేరువ ఎపెక్ట్**

**గాయత్రి వార్తలు :**
కాంట్రాక్టర్ ఆధీనంలో వున్న అంగ అంగనవాడి భవనాన్ని శిశు సంక్షేమ శాఖ అధికారులు స్వాధీనపరచుకున్నారు. చంద్రశేఖరపురం మండలం దర్శి తిమ్మక్క పల్లి నూతన అంగనవాడి భవనం 10సంవత్సరాలనుండి కాంట్రాక్టర్ ఉద్ది రమణయ్య తన ఆధీనంలో ఉంచుకోవడం విధితమే. ఈ సంఘటన ప్రజలకి చేరువ పత్రికలో కథనం ప్రచురితం కావడంతో విషయాన్నీ



గ్రహించిన సంబందిత శిశు సంక్షేమ అధికారులు సీడీపీఓ ఆశబేగం సూపర్ వైజర్ కృపావరం లు ప్రత్యేక శ్రద్ధ వహించి కాంట్రాక్టర్ నుండి నూతన అంగనవాడి భవనాన్ని తమ పరిధిలోకి తీసుకోవడం జరిగింది. ఎట్టకేలకు సమస్య తీరినందున కార్యకర్త కోరుకొండ శైలజ ఆయా యర్రంశెట్టి సుగుణమ్మ సోమవారం నూతన భవనాన్ని ప్రారంభించి పిల్లల ద్వారా స్కూల్ నిర్వహించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**– ఏఈ వెంకటరావు**

**గాయత్రి వార్తలు :**

చీడికాడ లోని 11, కేవీ తురువోలు, 11 కేవీ,చీడికాడ, 11 కెవి, కోనామ్, 11 కెవి, కండివరం, 11 కెవి, అప్పలరాజు పురం, పీడర్లలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ ఎన్ వెంకటరావు తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ పనుల నిర్వహణ నిమిత్తం ఈ పీటర్ల పరిధిలోని చీడికాడ, తురువోలు, అర్జునగిరి,జి కొత్తపల్లి, పెద గోగాడ, వరహాపురం, వింటి పాలెం ,చుక్కపల్లి, చెట్టుపల్లి, అప్పలరాజుపురం, కోనాం, సిరిజాం ,మంచాల, కండివరం, ఎల్బీ పట్నం, విబిపేట, గ్రామాలలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల నిలిపివేయడం జరుగుతుందన్నారు.

# జిల్లా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించాలి! మా సమస్యలు తెలుసుకోవాలి!

**రావికమతం గాయత్రి వార్తలు**
తమ గ్రామ సమస్యలు అధికారులకు తెలియడం లేదని జిల్లా కలెక్టర్ ఒక రాత్రి తమ గ్రామంలో బస చేస్తే తమ సమస్యలు తెలుస్తాయని పివి టీజీ ఆదివాసి గిరిజనులు చెబుతున్నారు. అనకాపల్లి జిల్లా రావికమతంమండలం చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామంలో 7 పి వి టి జి కొందు ఆదివాసి గిరిజన కుటుంబాలు దట్టమైన అడవి కొండల మధ్య జీవనం సాగిస్తున్నారు.తమ సమస్యలు తమ ఇబ్బందులపై ధర్నాలు చేస్తే ఇద్దరూ నర్సీపట్నం ఆర్డీవోలు. నలుగురు తాహసిల్దార్ లు, ఇద్దరు ఎంపీడీవోలు గ్రామాన్ని సందర్శించారని తెలిపారు.తమ సమస్యలు తమ గ్రామానికి వచ్చిన అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని, అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఒకరోజు రాత్రి బస చేస్తే తాము పడుతున్న బాధలు తమ ఇబ్బందులు తెలుసుకుంటారని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. పూరిళ్లలో తాము నివసిస్తున్నామని ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని కోరిన అధికారుల స్పందించడం లేదన్నారు. గ్రామానికి వైద్య సౌకర్యం. విద్యా సౌకర్యం అందుబాటులో లేవనీ. అనారోగ్యం వస్తే డోలీ కట్టుకొని మూడు కిలోమీటర్లు కొండ కోణాల్లో నడిచి కొండదిగి రావలసిన పరిస్థితి కొనసాగుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మాకు కొండ క్రింది భాగంలో ఇల్లు స్థలాలు ఇప్పించాలని స్థానిక తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశామన్నారు. గత 2024 సంవత్సరంలో రెండు ఇల్లులు అగ్ని ప్రమాదానికి కాలిపోయాయనీ.గతంలో ఉన్న అధికారులు పట్టించుకోలేదనీ,మా సమస్య ప్రపంచం తెలియజేయడంతో. కొంతమంది దాతలు విరాళంతో కట్టుబట్లలు అందజేశారన్నారు. కనీసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు



తీసుకోలేదనీ. ఇప్పటికే గడ్డిల్లెలతో జీవనం సాగిస్తూ ఉన్నామనీ. వర్షం వస్తే మా ఇల్లులు కారిపోతున్నాయనీ. ముంతా తుఫాన్ కారణంగా మా గ్రామస్తులు అందరికీ ప్రత్యేక చీమలపాడు లో షెల్టర్ ఏర్పాటు చేశారు. కానీ ఏళ్ల తరబడి ఇల్ల స్థలాలు అడుగుతుంటే నేటికి కమీ ప్రభుత్వం ఇస్తామని చెబుతున్నారు తప్ప అవి ఆచరణ చేయడం లేదని, ఇప్పటికైనా మాకు ఇళ్ల స్థలం. గృహ నిర్మాణం నిధులు ఇప్పించాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. సేదరి రాజు. కొర్ర భీమరాజు పాల్గొన్నారు.

# సాయిబాబా మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించిన తిరుపతి రెడ్డి






**పొన్నలూరు : గాయత్రి వార్తలు**
కోటపాడు అగ్రహారం గ్రామము వంగపాటి వరలక్ష్మి వైయస్సార్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వంగపాటి రామ కృష్ణా సాయిబాబా వారి తల్లీ దశదినాకర్మకు స్టేట్ ఆర్టిఐ వింగ్ సెక్రెటరీ పిల్లి తిరుపతి రెడ్డి స్థానిక నాయకులతో కలసి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పార్టీకి వారు చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు జడ్డు కృష్ణారెడ్డి, ముత్తాంగి మహేష్, వైస్ సర్పంచ్ గోపిరెడ్డి, వెంకటరెడ్డి ,ప్రతాప్ రెడ్డి,శేఖరరెడ్డి చంద్రయ్య, చెన్నైయ్య, పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలు ఈ చిన్నారులు







## – వ్యర్థాలతో క్రాఫ్ట్ డిజైనింగ్!!

**ముంచంగి పుట్టు గాయత్రి వార్తలు**
మట్టి ముద్దను శిల్పి తన కళా నైపుణ్యంతో ఎనలేని ఆకృతులను తయారుచేసి దేవతామూర్తులుగా సైతం రూపొందించి పూజలు అందుకునే విధంగా తయారు చేస్తారు. అది ఆ శిల్పి ఒక్క గొప్పతనం అన్నది జగమెరిగిన సత్యం. అలానే మన్యం లోని మారుమూల గ్రామాల్లో జన్మించే విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులను వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెతికి తీసి వారి ప్రతిభను సమాజం గుర్తించేలా చేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అనక తప్పదు. అటువంటి సంఘటనే మన్యంలో చోటుచేసుకుంది. తెల్లవారింది మొదలు కొండ కోనల్లో తిరుగుతూ పాఠశాలకు వెళ్లి విద్యాభ్యాసం చేసి తుప్పలు డొంకల్లో ఆటలాడుకునే చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఆ ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు. వ్యర్థాలతో అపురూపమైన ఆకృతులు తయారు చేసిన ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థులు ప్రసంశలందుకుంటున్నారు. సూక్ష్మ రూపాల్లో రకరకాల కృత్యాలు చేస్తూ ఆదర్శం గా నిలిచారు.అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా ముంచంగిపుట్టు మండలం రాములు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు చెందిన విద్యార్థులకు విన్నూత్నంగా ఈ ఆలోచన తట్టింది.పెన్సిల్ ను చెక్క గా వచ్చిన వ్యర్థాలతో రకరకాల ఆకృతులను తయారుచేసారు.రౌండు షేపులో వ్యర్థాలను అమర్చారు.దానికి చిన్న పుల్లలను తగిలించారు. ఇలా వారికి తెలియకుండానే క్రాఫ్ట్ డిజైనింగ్ కు శ్రీకారం చుట్టారు.చిట్టి పరిమాణంలో పుష్పగుచ్ఛాలను కూడా తయారు చేసారు.ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్ల తోటి పెన్ స్టాండ్ లను సైతం తయారు చేసి వారి ఆలోచనలకు పదును పెట్టిన తీరు అబ్బురపరుస్తోంది. తయారు చేసిన ఆయా ఆకృతులను తరగతి గదిలో టేబుల్ పై ప్రదర్శించారు.ఆయా డిజైన్లను చూసిన ఉపాధ్యాయులు సైతం అవాక్కయ్యారు.అయిదోతరగతి చదువుతున్న పల్లుల అమృత వల్లి,పల్లుల చలీత్ ,కిమిడి విజయశాంతి, నాలుగో తరగతి కి చెందిన శివశంకర్లు ఆయా డిజైన్లను తయారు చేసిన వారిలో ఉన్నారు.ఇలా ఆ చిన్నారుల మెదడుల్లో మెదిలిన చిట్టి ఆలోచనలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చిన్నారులు భవిష్యత్తులో రాణించాలని ప్రతి ఒక్కరు ఆశిద్దాం.

# అంగన్వాడి భవనాన్ని స్వాధీన పరచుకున్న అధికారులు

## – ప్రజలకు చేరువ ఎఫెక్ట్



**చంద్రశేఖరపురం గాయత్రి వార్తలు**
కాంట్రాక్టర్ ఆధీనంలో వున్న అంగ అంగనవాడి భవనాన్ని శిశు సంక్షేమ శాఖ అధికారులు స్వాధీనపరచుకున్నారు.చంద్రశేఖరపురం మండలం దర్శి తిమ్మక్క పల్లి నూతన అంగనవాడి భవనం 10సంవత్సరాలనుండి కాంట్రాక్టర్ ఉద్ది రమణయ్య తన ఆధీనంలో ఉంచుకోవడం విధితమే. ఈ సంఘటన ప్రజలకి చేరువ పత్రికలో కథనం ప్రచురితం కావడంతో విషయాన్నీ గ్రహించిన సంబందిత శిశు సంక్షేమ అధికారులు సీడీపీఓ ఆశబేగం సూపర్ వైజర్ కృపావరం లు ప్రత్యేక శ్రద్ధ వహించి కాంట్రాక్టర్ నుండి నూతన అంగనవాడి భవనాన్ని తమ పరిధిలోకి తీసుకోవడం జరిగింది. ఎట్టకేలకు సమస్య తీరినందున కార్యకర్త కోరుకొండ శైలజ ఆయా యర్రంశెట్టి సుగుణమ్మ సోమవారం నూతన భవనాన్ని ప్రారంభించి పిల్లల ద్వారా స్కూల్ నిర్వహించారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల లో ఉమ్మడి జిల్లా కు బంగారు పతకాలు.





**చోడవరం గాయత్రి వార్తలు**
ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లాకు 20 బంగారు పతకాలు లభించాయి.ఈనెల 15 నుండి 16 వరకు కాకినాడ,సూర్యకళామందిర్ కళ్యాణమండపం లో రాష్ట్ర స్థాయిసబ్ జూనియర్, క్యాడిట్,సీనియర్ క్యొరుగి, పూమ్ సే తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు.ఈ ఛాంపియన్షిప్ లో చోడవరం విద్యార్థులు ఆర్ రిషీతాంజాలి 2 బంగారు,రజతం, కొనా మేఘన బంగారు, కాంస్యం, సి హెచ్ చరణ్ తేజ,మండె మైత్రి సుదిప్యపాల్ కాంస్యం పతకాలు ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు కొల్లిపార తన్విత్ ఉదయ్ 4 బంగారు, గండి కారుణ్య సంధీఫ్ 3 బంగారు,ఎ ధనుష్ 2 బంగారు, దిక్షిత రెడ్డి, యస్ జయంత్, బి రాఘవ, రుద్రక్ష రెడ్డి లు బంగారు పతకాలు,అనకాపల్లి విద్యార్థులు అట్టా చార్విక్,బి కార్తీక ,ఆర్ యస్ యస్ కిర్తీ బంగారు పతకాలు,వి కార్తీక, యమ్ కుందాన కాంస్య పతకాలు మణి తైక్వాండో అకాడమీ విద్యార్థులు 6 బంగారు, 3 రజతం,6 కాంస్య పతకాలు,రంగా తైక్వాండో అకాడమీ విద్యార్థులు 2 బంగారు, రజత పతకాలు,ఆర్యన్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు 3 బంగారు,3 రజతం,2 కాంస్య పతకాలు సాదించారని,పతకాలు సాదించిన క్రీడాకారుల ను,సీనియర్ కోచ్ లు శ్రీ భగత్, కొల్లిపర ప్రదీప్ కుమార్, కోచ్ లు గండి శేఖర్, సి హేచ్ ప్రసన్న మణి కుమార్, ఆర్ సాయి కుమార్ రాజ్ లు,జిల్లా ట్రెజరర్, నేషనల్ రీఫరీలు చవల చంద్రశేఖర్, రంగ, వాగ్దేవి, దూళం రమేష్, మేఘన భువనేశ్వరి లను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్,ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి హర్ష వర్దన ప్రసాద్,ట్రెజరర్ లక్ష్మి నారయణ, చాంపియన్ షిఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయడు శ్రీనివాసరావు,అబినందించారు అని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అండ్ కోచ్ పల్లం మురళీకృష్ణ తెలిపారు.

# జమ్మలమడక లో కోటి సంతకాల సేకరణ





**కనిగిరి గాయత్రి వార్తలు**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి డా" దద్దాల నారాయణ యాదవ్ పిలుపు మేరకు కనిగిరి మండల వైయస్ఆర్ సిపి అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో "జమ్మలమడక పంచాయతీ గ్రామంలో " మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా"కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు గ్రామ సర్పంచ్ పాశం కొండయ్య, నియోజకవర్గం డాక్టర్ల అధ్యక్షులు ఆవుల కృష్ణ రెడ్డి, మర్తల వెంకటేశ్వర్లు, ద్వారశిల సేసిరెడ్డి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి,మితికాల.తిరుపతయ్య బత్తుల.నాగయ్య బత్తుల.ఆనంతయ్య మితికాల.నరసింహులు బత్తుల.చిన కొండయ్య మితికాల.శ్రీను యాదవ్ మితికాల.వీరయ్య పాశం.మాలకొండయ్య నల్లడిమ్మి.వెంకటరెడ్డి దుద్దేల.కోటిరెడ్డి నల్లడిమ్మి.నరిసిరెడ్డి నల్లడిమ్మి.నారాయణ బత్తుల.రమణయ్య పాశం.చిన వెంగయ్య నల్లడిమ్మి మహీంద్రా మల్లు.వెంకట నారాయణ పల్లా. కోటయ్యదాసరి.చిన వెంగయ్య పోతుల.రత్నం. దాసరి.ఎమనేయులు కుమ్మరికుంట.గురవయ్య కుమ్మరికుంట. నవీన్ పాల్గొన్నారు.